అటకెక్కిన బయోమైనింగ్

- 2022లో మోత్కూరు డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన
- కొద్దిరోజులకే నిలిచిపోయిన పనులు
- డంప్‌యార్డులో పేరుకుపోతున్న చెత్త
- పొగ, వాసనతో ప్రజలకు అవస్థలు


డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బయోమైనింగ్ ప్రక్రియ అటకెక్కింది. మున్సిపల్ పరిధిలోని లూర్దునగర్ కాలనీలో వెనుకభాగంలో 947 సర్వేనంబర్‌లో 4 ఎకరాల స్థలాన్ని డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. డంప్‌యార్డుల్లో చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకుపోతుండడంతో బయోమైనింగ్ పద్ధతిలో డంప్‌యార్డులోని చెత్తను క్లీన్ చేయడంతో ఎరువులు తయారు చేయాలని వాటిని విక్రయించి మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చాలని అధికారులు సంకల్పించారు. బయోమైనింగ్ ఏర్పాటుకు కేరళకు చెందిన సాగర్ మోటార్స్ ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. 2022 డిసెంబర్ 11న బయోమైనింగ్ ప్లాంట్ ఏర్పాటు పనులను సైతం ప్రారంభించారు. కానీ కొద్దిరోజులకే పనులు నిలిచిపోయాయి. పనులు నిలిచిపోయి మూడున్నరేళ్లు గడుస్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నిత్యం ఐదు మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులు ఉన్నాయి. ఆయా వార్డుల పరిధిలోని వ్యాపార, వాణిజ్య సముదాయాల నుంచి, 5089 నివాస గృహాల నుంచి నిత్యం 5 మెట్రిక్ టన్నులకు పైగా తడి, పొడి చెత్తను మున్సిపల్ సిబ్బంది సేకరిస్తున్నారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. దీంతో డంపింగ్ యార్డులో చెత్త గుట్టలు గుట్టలుగా పేరుక పోతుంది. దీంతో డంప్‌యార్డులో చెత్తకు నిప్పు పెట్టి కాల్చి వేస్తున్నారు. దీంతో పొగ కాలనీ కమ్మేస్తుండడంతో పాటు దుర్వాసన వస్తుండడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి చెత్తను క్లీన్ చేసే ప్రక్రియను ప్రారంభించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి కృషి



మోత్కూరుకు కమిషనర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. గతంలో బయోమైనింగ్‌పై జరిగిన ఒప్పందాలను పరిశీలిస్తాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను.

– కె.సతీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

క్లుప్తంగా

వాటర్‌ప్లాంట్ ప్రారంభం


వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న వైఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ సంజీవరెడ్డి

మోటకొండూర్ : మండలంలోని అబిత్‌నగర్ గ్రామంలో వైఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఫౌండేషన్ చైర్మన్ ఝిల్లంల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శీల బాలకృష్ణ, సంగు సంతోష్‌రెడ్డి, లొట్ల రాంరెడ్డి, సామ విఠల్‌రెడ్డి, నల్లమాస విశ్వనాథం, బీస నరహరి, నరేష్, ప్రవీణ్, హరీష్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న సోమిరెడ్డి

మోత్కూరు : మండలానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు అవిశెట్టి అవిలుమల్లు, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు అన్నెపు పద్మ, నాయకులు సూదగాని యాదగిరి, ఎండీ సమీర్, వెంకన్న, పురుగుల నర్సింహ, మెంటన గేష్, సందీప్, అవిశెట్టి కిరణ్, బండారు ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మయ్య, నర్సింహ, అంబటి లక్ష్మయ్య, ఎండీ.ఖలీల్, ఉప్పలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం తగదు


మాట్లాడుతున్న నిమ్మనగోటి జోజి

అడ్డగూడూరు : ఎమ్మెల్యే మందుల సామేలుపై అసత్యపు ప్రచారాలు చేయడం తగదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధర్మారం గ్రామంలో చెరువు మట్టి తరలింపు విషయంలో ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అయినా కొంత మంది వ్యక్తులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, లాదినేని నాగయ్య, బాలెంల సురేష్, చిప్పలపల్లి పరుశురాములు, వెంకన్న పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి


రైతులకు విద్యుత్ స్తంభాలు అందజేస్తున్న సాయికుమార్

రామన్నపేట : రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూనూరు సాయికుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని బోగారం గ్రామంలోని రైతులకు తన సొంత డబ్బులతో 30 విద్యుత్ స్తంభాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మద్దెపురి ఐలయ్య నాయకులు గోగు సత్తయ్యయాదవ్, గోగు లింగయ్య, నేరటి రమేష్, కూనూరు రాజు, జెల్ల గోపాల్, కూనూరు అశోక్, గోగు మహేష్, కట్ట పద్మారెడ్డి, గుంతకండ్ల నవీన్‌రెడ్డి, భైకాని నరేష్, గోగు రమేష్, బద్దుల రాజు, చింతల వెంకటేష్,కట్ట అశోక్‌రెడ్డి, భైకాని గోపాల్, మారం భూపాల్‌రెడ్డి, మెట్టు మధు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు

మోత్కూరు : వర్షాలు కురవాలని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో ఆదివారం వరుణ దేవుడికి పూజలు చేశారు. కప్పలకు పెళ్లి చేసి కప్పకాముడు ఆడుతూ ఊరేగించారు. మహిళలు నీళ్లు పోసి వర్షాలు కురవాలని పూజలు చేశారు.


కప్ప కాముడు ఆడుతున్న గ్రామస్తులు

మోదీ నాయకత్వమే దేశానికి శ్రీరామ రక్ష


సమావేశంలో మాట్లాడుతున్న ఊట్కూరి అశోక్ గౌడ్

బొమ్మలరామారం : నరేంద్ర మోదీ నాయకత్వమే దేశానికి శ్రీరామరక్ష అని బీజేపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మండలంలోని మునీరాబాద్ గ్రామంలో ఆదివారం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్‌తో భారత్ సైనిక శక్తి ప్రపంచానికి తెలిసిందన్నారు. ఆయుష్మాన్ భారత్‌తో పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ సర్కార్ స్థానిక సంస్థల స్టంట్ కోసమే రైతు భరోసా జమ చేసినట్లు మభ్య పెడుతుందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు రంగా రామాగౌడ్, మండల అధ్యక్షుడు వినోద్ నాయక్, జగ్గర్ల ఆనంద్ గౌడ్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బాల్ రాజ్ గౌడ్, మహేష్ గౌడ్,గోపాల్ గౌడ్,భాస్కర్, నర్సింహ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దేవి సింగ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్‌రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి


సర్వీస్‌రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సర్వీస్‌రోడ్డు పనులు ప్రారంభించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో నిలిచిపోయిన సర్వీస్‌రోడ్డు పనులను పరిశీలించారు. బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పనయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు పోలోజు శ్రీధర్‌బాబు, రిక్కల సుధాకర్‌రెడ్డి, చినుకని మల్లేష్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వనం ధనుంజయ్య, కట్ట కృష్ణ, గోశిక పురుషోత్తం, కడారి అయిలయ్య, బుడ్డ సురేష్, బాతరాజు గణేష్, బడుగు కృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి


యాదగిరిపల్లి ఎస్సీ కాలనీలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట : జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి ఎస్సీ కాలనీలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్ర బిందువుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ బూడిద జానీ, మండల అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గోపి నాగరాజు, బూడిద ఆంజనేయులు, మోత్కుపల్లి నాగరాజు, బూడిద కరుణాకర్, గణేష్, నవీన్ పాల్గొన్నారు.

గొల్ల కురుమలకు రుణాలు ఇవ్వాలి

ఆత్మకూరు(ఎం): గొల్ల కురుమ యువతకు గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు ఇవ్వాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. ఈ నెల 24న నిర్వహించనున్న మండల సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం మండలంలోని కూరెళ్ల గ్రామంలో గొ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బాషబోయిన ఉప్పలయ్యయాదవ్, బాషబోయిన పాపయ్య, బాషబోయిన రాములు, గుండెబోయిన స్వామి, మధు, శేఖర్ పాల్గొన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న జీఎంపీఎస్ నాయకులు

కాచరాజు జయప్రకాశ్‌కు నివాళి

భువనగిరి : సాహిత్య, సామాజిక కార్యకర్త కాచరాజు జయప్రకాష్ వర్ధంతిని ఆదివారం బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణసేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకవరం రమేష్, కార్యదర్శి దానం రామేశ్వర్‌రావు, బ్రాహ్మణ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు, ఉపాధ్యక్షుడు చందుపట్ల విశ్వేశ్వర్‌రావు, బీజేపీ సీనియర్ చందుపట్ల వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

యాస నర్మదమ్మకు ఘన నివాళి

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన యాస నర్మదమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. నర్మదమ్మ మృతదేహాన్ని ఆదివారం పలువురు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ అధికారి యాస సురేందర్ రెడ్డి, మామిడి సత్తిరెడ్డి, మొగిలిపాక గోపాల్, భిక్షపతి, శంకరయ్య, విష్ణు చారి,జడిగే సత్యరాములు,జక్క శ్రీనివాస్ రెడ్డి, పబ్బు ఎల్లయ్య, మచ్చేందర్ పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. మట్టి మరిచారు


మల్లాపురంలో మట్టి పోయకుండా వదిలేసిన సీసీరోడ్డు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మల్లాపురం గ్రామంలోని పలు వీధుల్లో ఇటీవల నిర్మించిన సీసీరోడ్లు నిర్మించారు. అయితే సీసీరోడ్డు వేసిన అనంతరం రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయలేదు. దీంతో రోడ్డు ఎత్తుగా ఉండడంతో, రోడ్డుకు పక్కన గ్యాప్ ఏర్పడింది. ఈ ఖాళీ ప్రదేశాల్లో వాహనదారులు, పాదచారులు జారి పడుతున్న ఘటనలు జరుగుతున్నాయి. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఈ గ్యాప్‌లలో నీరు నిలిచి దోమలు పెరగడంతో పాటు ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీరోడ్డుకు ఇరువైపులా మట్టి పోయించి సమస్యను పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజాపేట : మండలంలోని నెమిల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో 1980 – 1987 వరకు 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, డీ గోవర్ధన్, భరత్‌కుమార్, పలువురు ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా అన్నెపు వెంకట్

మోత్కూరు : సీపీఐ మోత్కూరు మండల 14వ మహా సభలో నూతన మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా పట్టణానికి చెందిన అన్నెపు వెంకట్, మండల సహాయ కార్యదర్శిగా పుల్కరం మల్లేష్‌తో పాటు ఏడుగురిని కార్యవర్గ సభ్యులుగా, 15 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కరపత్రం ఆవిష్కరణ

రాజాపేట : ట్యాంక్‌బండ్‌పై కనకాల కట్టమైసమ్మకు కుమ్మరుల తొలిబోనం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని కుమ్మరుల సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలిబోనం కార్యక్రమంలో కుమ్మరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం తొలిబోనం కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మండల కన్వీనర్‌గా బోనాల వెంకటేశంను, కో కన్వీనర్‌గా కట్టూరి వెంకటేశం, సభ్యులుగా చల్మలపల్లి లక్ష్మణ్, పుల్లయ్య, కృష్ణమూర్తి, రమేష్, ఆంజనేయులు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ ఓరుగంటి గోపాల్, యువజన నాయకులు వెంకటేష్, రమేష్ పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్ల ఎన్నిక


మోత్కూరు : పాల సంఘం కమిటీ సభ్యులు

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికను ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి ఐదవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

రాజాపేట పాల సంఘం చైర్మన్‌గా సందిల భాస్కర్‌గౌడ్



రాజాపేట : రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. సందిల భాస్కర్ గౌడ్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా రేగు అనిల్, బిల్లకుదురు కృష్ణ, మంచాల స్వరూపలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మేక మల్లేశం, చిగుళ్ల సిద్ధులు, మేక రమేష్, కోయ యాదగిరి, అమ్మపురం పద్మ, నాగరాజు, దాచపల్లి రాజు, సట్టు తిరుమలేష్, గాండ్ల నర్సింగరావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని అరూరు గ్రామ పాల సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్ గా నిమ్మల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో చిట్టెడి జనార్దన్ రెడ్డి, బుర్ర శ్రీశైలం,మురళీధర్ రెడ్డి, రెబ్బను సత్తయ్య, బండారు నరసింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి, దానయ్య, ఆవుల స్వామి, బండి రవికుమార్, అంజయ్య, మధు పాల్గొన్నారు.


వలిగొండ : స్వామిని సన్మానిస్తున్న నాయకులు

శివయ్య సేవలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అయిలయ్య

నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో గల శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్ స్వామివారి సన్నిధిలో రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు రామలింగేశ్వర శర్మ, సురేష్‌శర్మ, శ్రీకాంత్ శర్మలు స్వామివారి ఆశీర్వచనం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డే భూపాల్‌రెడ్డి ఉన్నారు.

గంధమల్ల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలి


రాజాపేట : సమావేశంలో మాట్లాడుతున్న గోద శ్రీరాములు


భూదాన్‌పోచంపల్లి : కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

రాజాపేట : ఆలేరు ప్రాంత రైతులకు సాగు నీరు అందించే గంధమల్ల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఆదివారం మండలంలోని బేగంపేట గ్రామంలో సీపీఐ 13 మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకలకు పెంచాలని, తపాసుపల్లి ద్వారా రాజాపేట మండలానికి సాగునీరు అందించాలన్నారు. సీపీఐ మండల కార్యదర్శిగా చిగుళ్ల లింగంను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నానాల దామోదర్‌రెడ్డి, బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, చెక్క వెంకటేశం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రేగోటి రాములు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వీరబోయిన మహేందర్, ఎడ్ల ప్రభాకర్, నంద మల్లేశం, ఆకుల నర్సయ్య, మూల పోయ్య, హేమలత, దస్తగిరి, అంజయ్య, హరినాథ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. ఈ నెల 28న నిర్వహిస్తున్న సీపీఐ 11వ మండల మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పోచంపల్లి మండలంలోని మూసీనదిపై బ్రిడ్జిలతో పాటు, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునా దిగాని కాలువ పనులను పూర్తి చేయాలని అన్నారు. మూసీ ప్రక్షాళన వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పోచంపల్లిలో నూలు డిపో ఏర్పాటు చేయాలని, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోడళ్ల భూషణ్, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, మండల సహాయకార్యదర్శి ముసునూరి రాములు, సుర్కంటి సాయిరెడ్డి, మూశం శివ, కంసాని యాదగిరి, వంగరి నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద చర్యలను తిప్పికొట్టాలి


మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

రామన్నపేట : బీజేపీ మతోన్మాద చర్యలను తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం రామన్నపేట మండలకేంద్రంలో జరిగిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అమెరికా ఆయుధ సంపత్తితో ఆధిపత్యం చేస్తూ విశ్వమానవ విధ్వంసానికి పాల్పడుతుందని ఆరోపించారు. ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతర్జాతీయ సంబంధాలను దెబ్బ తీస్తున్నాడన్నారు. పార్టీ రాష్ట్ర నాయకుడు బండారు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మతం పేరుతో పాలన చేస్తూ రాజ్యాంగ, ప్రజాస్వామిక విలువలను దెబ్బ తీస్తుందన్నారు. సీపీఎం శ్రేణులు గ్రామస్థాయిలో యుద్ధోన్మాద, మతోన్మాద చర్యలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, పబ్బతి లింగయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, కూరెళ్ల నర్సింహాచారి, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, కల్లూరి నాగేష్, జనపాల అండాలు, విజయభాస్కర్,బాలరాజు, సోములు, ఉపేందర్, సైదులు, రజిత, నాగేష్, నరేందర్, లెనిన్, శివ, భిక్షం వెంకటేశ్వర్లు, మల్లేశం, శ్రీనివాస్, అంజయ్య, రాము, శ్రవణ్‌కుమార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బొమ్మలరామారం : మండలంలోని వాలుతండాకు చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగా నాయక్ మాతృమూర్తి దీరావత్ హిరా శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మాజీ ఎంపీపీ చిమ్ముల రెడ్డి, గొడుగు చంద్రమౌళి, రాజన్ నాయక్, వెంకటేష్ గౌడ్, బేధ్య నాయక్, జూపల్లి భరత్, భిక్షపతి నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాంగాళ్ల శ్రీను సోదరి కవిత మృతి చెందింది. ఎంఆర్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కవిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, మంద శంకర్, ఎర్రగుంట ప్రభాకర్, గంపల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై పట్టింపేదీ?

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కాముని గూడెంలో రక్షిత మంచినీటి ట్యాంక్ వద్ద మురుగునీరు చేరి చిన్నపాటి కుంటను తలపిస్తోంది. గ్రామ ప్రజలకు ఈ మంచినీటి ట్యాంక్ నుంచే మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుంది. ట్యాంక్ చుట్టూ మురుగు నీరు చేరి అధ్వానంగా మారినా ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. తాగునీరు కలుషితమై వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


రక్షిత మంచినీటి ట్యాంక్ కింద నిలిచిన మురుగునీరు

ఆదమరిస్తే అంతే సంగతులు..


యాదగిరిగుట్ట - మాసాయిపేట రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంత

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట - రాజపేట మండలాల మధ్య గల ప్రధాన రహదారి మధ్యలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. మండలంలోని మాసాయిపేట గ్రామ సమీపంలో బీటీ రోడ్డు మధ్యలో ఏర్పడిన ఈ గుంతకు మరమ్మతులు చేయకపోడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వర్షాలకు గుంతలో వర్షపు నీరు చేరి గుంత కనిపించడం లేదు. రాత్రి వేళల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.